## జాతి గర్వించ దగిన రోజు

# కార్గిల్ విజయ్ దివస్



**నేడు జాతి గర్వించ దగిన రోజు..కొనకంచి ఫ్రాన్సిస్, ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు**



జులై 26 కార్గిల్ విజయ్ దివస్ రోజు. ఈ రోజును గుర్తుచేసుకుంటే యావత్ భారత జాతి గర్వించ దగిన రోజుగా చెప్పుకుంటాం. కార్గిల్ విజయోత్సవాన్ని గుర్తుచేసుకునేందుకు ఖమ్మంలో నేడు (బుధవారం) ఖమ్మంలో వార్ మెమోరియల్‌ను మంత్రి పువ్వాడ అజయ్ చేతుల మీదుగా ప్రారంభించు కోవడం గర్వంగా ఉంది. పాక్ సైనికులకు పట్టపగలే చుక్కలు చూపిన వీరోచిత పోరాట ఘట్టం కార్గిల్ వార్. ఈ రోజు మనందరికీ ఎంతో ప్రతిష్టాత్మకమైన రోజు.

**సైనికునిగా తలెత్తుకునే సందర్భం ఇది...ఎస్.యుగందర్..ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి**



కార్గిల్ విజయ్‌దివస్‌ను గుర్తుచేసుకుంటూ ఖమ్మంలో వార్ మెమోరియల్‌ను ఏర్పాటు చేసుకోవడం గర్వంగా ఉంది. ప్రతీ భారతీయుడు కార్గిల్ యుద్ధంలో సైనికులు చూపిన తెగువ, త్యాగం, పోరాట పటిమను గుర్తుచేసుకోవాల్సిన సమయం ఇది. శత్రువులను దేశం పొలిమేర్ల నుండి తరిమి కొట్టి విజయం సాధించిన గొప్ప రోజు. వార్ మెమోరియల్ స్థాపించుకుని ఇక నుండి ప్రతీ ఏడాదీ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించుకుంటాం.

**ప్రతీ భారతీయుని గుండె దేశ భక్తితో ఉప్పొంగే రోజు...మద్దెల విజయరాజు, మాజీ సైనికుడు**



నేడు కార్గిల్ విజయ్ దివస్. ప్రతీ భారతీయుని గుండె దేశ భక్తితో ఉప్పొంగే రోజు. దేశం కోసం సైనికునిగా చేరిన రోజే అన్నీ వదులుకుంటాం. మాతృభూమి రక్షన కోసం దేశ సరిహద్దులో గస్తీ కాసేటప్పుడే ఏం జరిగినా సిద్ధమేనని అయిన వారిని, బంధువులను, స్నేహితులను వదిలి పెట్టి దేశ సేవ కోసం వెళతాం. అన్నీ త్యాగం చేసుకుని వెళ్లిన సందర్భంగా శత్రువులు చేసే దాడిని ఏమాత్రం వెనుకాడకుండా తిప్పికొట్టి కార్గిల్ విజయాన్ని సాధించి దేశం సగర్వంగా తలెత్తుకునేలా చేసిన కార్గిల్ సైనికులను కలకాలం గుర్తుంచుకుంటాం.

**సైనికునిగా గర్వపడుతున్నా...నల్లపు వెంకటేశ్వరరావు, మాజీ సైనికుడు**



ఈ రోజు కార్గిల్ యుద్ధంలో మనం గెలిచిన రోజు. ఈ రోజు మన కెంతో ప్రతిష్టాత్మకమైన రోజు. మంచుకొండల్లో మడమ తిప్పని విధంగా భారత సైనికులు చేసిన వీరోచిత పోరాటానికి, త్యాగానికి లభించిన అపూర్వ విజయం కార్గిల్ విజయం. భారత దేశ సైనికుల పరాక్రమానికి దక్కిన గొప్ప విజయం. మరిచిపోలేని విజయం ఇది. వీర జవాన్ల శౌర్యానికి, పరాక్రమానికి కీర్తి పతాక ఈ విజయం. ఒక సైనికునిగా నేనే గర్వ పడుతున్నా.

**ఎన్నటికీ మరిచిపోలేనిది కార్గిల్ విజయం..జి.వీరస్వామి, మాజీ సైనికుడు**



కార్గిల్ యుద్ధ వీరులకు గుర్తుగా కార్గిల్‌లో యుద్ధ స్మారకాన్ని నిర్మాణం చేసుకుని ప్రతీ ఏడాదీ గర్వంగా నివాళులు అర్పించుకోవడం మన ఆనవాయితీ. 24ఏండ్లుగా మరపురాని విజయగాథ..మాతృభూమికోసం ఏకంగా 559మంది జవానులు వీర మరణం పొందిన యుద్ధం..అదే కార్గిల్ యుద్ధం.. శత్రుదేశం పాకిస్థాన్ పన్నిన కుట్రలను ఛేదిస్తూ సుమారు రెండు నెలల పాటు భారత సైన్యం వీరోచింతగా పోరాడి సాధించిన విజయం నేడే